# ప్రజా సంస్కృతి పరిరక్షణకు "పోరాటం"



➢ అనేక నిర్బంధాలు ఎదుర్కొని "ప్రజల పాటే ఆయుధం"గా నిలబడ్డ విమలక్క.

➢ విమలక్క 50 ఏళ్ల ప్రస్థానం కార్యక్రమం వేదికలో వక్తల పిలుపు.

➢ రెండవ రోజు ఉత్సాహంగా సాగిన కళాకారుల ఆటపాటలు.



వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:

ప్రస్తుతం విస్తరిస్తున్న విష సంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమిస్తూ, ప్రజా సంస్కృతి పరిరక్షణకు "పోరాటం" కొనసాగించాల్సిన అవసరం ఉందని, అనేక నిర్బంధాలు ఎదుర్కొని "ప్రజల పాటే ఆయుధం"గా నిలబడ్డ విమలక్క ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని ప్రజా సంఘాల నాయకులు, కవులు, గాయకులు పేర్కొన్నారు. అరుణోదయ విమలక్క50ఏళ్ల ప్రస్థానం సందర్భంగా హైదరాబాద్ లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో నిర్వహించిన 50 గంటల ఆట, పాట, మాట కార్యక్రమం రెండవరోజైనా ఆదివారం ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమంలో జననాట్య మండలి సంజీవ్, ప్రముఖ గాయకులు గోరేటి వెంకన్న, రాంనర్సయ్య, పూర్వ అరుణోదయ కళాకారులు పుష్ప, కరుణ, నిర్మల తదితరులు తమ పాటలతో ఉత్తేజాన్ని నింపారు. ప్రొఫెసర్ కాశీం, కళాకారులు సంజీవ్, గోరేటి వెంకన్న తదితరులు మాట్లాడుతూ, ప్రజా సంస్కృతి పరిరక్షణకు అలుపెరుగకుండా ఉద్యమాల్లో కొనసాగుతున్న విమలక్క అందరికీ ఆదర్శం అన్నారు. ఒక సిద్ధాంతాన్ని నమ్ముకొని 50 ఏళ్ళుగా నిలబడటం మామూలు విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్, సీనియర్ నాయకుడు టి. హన్మాడ్లు, శంకర్, లక్ష్మీ, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అనసూయ, వెంకట లక్ష్మీ, ఇతర ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.















